W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

4-8-2025

## వైభవంగా శ్రావణమాసం ముత్యాలమ్మ అమ్మవారి బోనాలు

ఖమ్మం 48వ డివిజన్ గణేష్ నగర్ దానవాయిగూడెం పార్క్ ఏరియాలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి ప్రాంతం లో శ్రావణమాసం రెండవ ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు .







## కిలాడి మహిళపై ఫోక్సో కేసు నమోదు

సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో మొట్టమొదటిసారిగా శనివారం మహిళపై ఫోక్స్ కేసు నమోదయింది. వివరాల్లోకి వెళితే.. సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన మైనర్ బాలుడు(17సం") ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు రాయడానికి వెళ్లి తిరిగి రాలేదని తల్లిదండ్రులు మార్చి 17 న సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఫిర్యాదును సవాల్‌గా తీసుకున్నారు.




## రామకృష్ణాపురం రైల్వే గేట్‌పై బ్రిడ్జి కొరకు కృషి చేస్తా

రామకృష్ణాపురం రైల్వే గేట్ పై బ్రిడ్జి నిర్మాణం కొరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకి వినతిపత్రం అందించిన రామకృష్ణాపురం బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ఖమ్మంలోని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి రామకృష్ణాపురం రైల్వే గేట్ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియపరిచి మా రామకృష్ణాపురం రైల్వే గేటుపై బ్రిడ్జి మంజూరు చేయవలసిందిగా విన్నవించాము.




# చెరువులో ముగ్గురు రైతుల గల్లంతు

చింతకాని, మహా

### ఆదర్శ రైతు మృతి.. గ్రామంలో విషాదం.... అన్నదమ్ములు గల్లంతు.. భయాందోళన

ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో ఆదర్శ రైతు మృత్యువు, ఇద్దరు అన్నదమ్ముల గల్లంతు ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. చెరువులో పాడి గేదలను తీసుకొస్తుండగా జరిగిన ఈ హృదయ విదారక సంఘటన, పల్లె జీవన తీరులోని ప్రమాదాలపై మరోసారి దృష్టిని సారించింది. గ్రామీణ వ్యవసాయ కుటుంబాల్లో జంతుపాలనలో నిత్యం ఎదురయ్యే ప్రమాదాలను ప్రభుత్వ వ్యవస్థ ఎంతవరకు పట్టించుకుం టుందన్న ప్రశ్నను ఈ ఘటన మళ్ళీ ఎదురుదిద్దుతోంది. మృతుడిగా గుర్తించిన తోటకూర జగన్ ఆదర్శ రైతుగా ప్రశంసలు పొందిన వ్యక్తి కాగా, గల్లంతైన ఇద్దరు అన్నదమ్ముల అంశం గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

#### ఆదర్శ రైతు

చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఆదివారం విషాదకర ఘటన చోటు చేసు కుంది. గ్రామానికి చెందిన మాజీ ఆదర్శ రైతు తోటకూర జగన్ (వయసు 39) చెరువులో గేదలను తొలకొనివచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు బుడుగులో కూరుకుపోయి మృతి చెందాడు. అతనితో పాటు అక్కడ ఉన్న మరో ఇద్దరు రైతులు కంభం నాగేశ్వరరావు, కంభం సత్యం అన్నదమ్ములు కూడా గల్లంతయ్యారు.

## ఎంపీ వద్దిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన
# శివాలయం కమిటీ సభ్యులు



**ఖమ్మం, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం బురహాన్ పురంలోని క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలోని శివాలయం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చారు.ఎంపీ రవిచంద్రను కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకుడు మాధురి మధు, ఆలయ కమిటీ సెక్రటరీ భీమిరెడ్డి గోపాల్ రెడ్డి, చింతల సురేందర్ రెడ్డి, దేశిరెడ్డి ఎర్రబాబు, కంభంపాటి రాంబాబు తదితర ప్రముఖులు ఉన్నారు.

## రామకృష్ణాపురం రైల్వే గేట్‌పై
## బ్రిడ్జి మంజూరి కొరకు కృషి చేస్తా



**ఖమ్మం, మహా:** రామకృష్ణాపురం రైల్వే గేట్ పై బ్రిడ్జి నిర్మాణం కొరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి వినతిపత్రం అందించిన రామకృష్ణాపురం బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ఖమ్మం లో ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి రామకృష్ణాపురం రైల్వే గేట్ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియపరిచి మా రామకృష్ణాపురం రైల్వే గేటు పై బ్రిడ్జి మంజూరు చేయవలసిందిగా విన్నవించాము. వెంటనే స్పందించి రైల్వే జీఎం కి ఫోన్ చేసి రామకృష్ణాపురం 107 రైల్వే గేట్ బ్రిడ్జి ఎందుకు మంజూరు కావడం లేదు దానిపై ఆరాధిసి వెంటనే రైల్వే శాఖ మంత్రి కి రిప్రజెంటేషన్ రెడీ చేయమని తన సిబ్బందికి ఆదేశించారు. పార్లమెంటు సమావేశాల లో రైల్వే మంత్రిని కలిసి మీ రామకృష్ణా పురం గ్రామానికి రైల్వే బ్రిడ్జి మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ బి. ఆర్. ఎస్ యువజన విభాగం అధ్యక్షులు, మాజీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు గుండ్లపల్లి శేషగిరి రావు రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు ముఖ్య నాయకులు కురుగుంట్ల రవీందర్ రెడ్డి రామకృష్ణాపురం గ్రామ శాఖ , చింతకాని యువజన విభాగం అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్ శెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో
## సబ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం బొమ్మనపల్లి లో బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు పురుగుల మందులను అందించేందుకు నూతన సెల్ పాయింట్ ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ... రైతులకు ఎరువులు పురుగుల మందులు తీసుకో రావడానికి దూరవరం తగ్గించేందుకు ఈ షాపు దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లీశ్వరి వ్యవసాయ శాఖ అధికారులు డి ఏ ఓ బాబురావు ఏ డి ఓ లాల్చంద్ ఏవో అన్నపూర్ణ కాంగ్రెస్ నాయకులు సురేందర్ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు



# తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ



**పాలేరు, మహా:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమాచార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాస్ అన్నారు.. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని ఆదివారం సమాచార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఆర్టిఐ ద్వారా వచ్చిన ఫిర్యాదులను, అమలును ఆయన పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ఈ చట్టం ప్రకారం, పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కు ఉన్నదని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు.ఆస్పత్రి సిబ్బంది రోగులకు అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది, ఖాళీల వివరాలు సమర్పించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. 100 పడకల ఆసుపత్రి అయినప్పటికీ మౌలిక సదుపాయాల విషయంలో లోపాలు ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆయన దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అమలు చేయాల్సిన విషయాలు కూడా వారి దృష్టికి తీసుకొచ్చారని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్ట ద్వారా అమలు చేయవలసిన 15 అంశాలను ఆసుపత్రిలో చార్ట్ పై ప్రదర్శించాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం వారికి కావలసిన సమాచారం అందించాలని ఆస్పత్రి సిబ్బందికి తెలియ జేశారు. వారి దగ్గరికి రెండు ఆర్టిఐ ఫిర్యాదులు మాత్రమే వచ్చాయని వారికి సమాచారం ఇచ్చామని ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపార న్నారు. ప్రజలకు సకాలంలో సమాచారం అందేలా చూడటానికి, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించాలని ఆయన అన్నారు.

# కిలాడి మహిళపై ఫోక్సో కేసు నమోదు



**సత్తుపల్లి, ఆగస్టు 3: మహా:** సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో మొట్టమొదటిసారిగా శనివారం మహిళపై ఫోక్స్ కేసు నమోదయింది. వివరాల్లోకి వెళితే.. సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన మైనర్ బాలుడు(17సం") ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు రాయడానికి వెళ్లి తిరిగి రాలేదని తల్లిదండ్రులు మార్చి 17 న సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఫిర్యాదును సవాల్ గా తీసుకున్నారు. బాలుడి కాల్ డేటా వాట్సప్ చాట్ ఆధారంగా కల్లూరు మున్సిపాలిటీకి చెందిన త్రివేణి(30సం") మైనర్ బాలుడితో ప్రేమాయణం సాగిస్తుందని గుర్తించి కేసుని ఆ కోణంలో పరిశీలించారు. నిందితురాలు తల్లి, చెల్లిని పోలీస్ స్టేషన్ కు తరలించి వివరాలు సేకరించారు. తనకు గతంలోనే రెండు పెళ్లిళ్లు అయ్యాయని అనివార్య కారణాలవల్ల భర్తలను వదిలేసి సత్తుపల్లిలోనే నివాసం ఉంటూ ఒక ప్రముఖ ఆసుపత్రిలో పనిచేస్తుందని మిగిలిన విషయాలు తమకు తెలియవని కుటుంబ సభ్యులు తెలిపారు. ఐదు నెలలు గడుస్తున్నా బాలుడి ఆచూకీ చిక్కక పోవడంతో కొంత ఆందోళన చెందిన పోలీసులకు కొన్ని రోజుల క్రితం ఇన్స్టాగ్రామ్ వేదికగా మహిళ పోస్ట్ చేసిన ఫోటో ఆధారంగా లోకేషన్ ఛేదించారు. ఆంధ్ర ప్రాంతంలోని రాజమండ్రి పరిసర ప్రాంతమైన వేలేశ్వరం గ్రామంలో ఉన్నట్లు గుర్తించారు. రెండు బృందాలుగా ఏర్పడి వెతకడం ప్రారంభించిన పోలీసులకు అదే ప్రాంతంలోని గృహాన్ని అద్దెకు తీసుకొని నివసిస్తున్న కిలాడి లేడీ మైనర్ బాలుడు చిక్కారు. ఇరువురిని అదుపులోకి తీసుకొని సత్తుపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం మైనర్ బాలుని నిర్బంధించి అత్యాచారానికి పాల్పడినందుకు మహిళపై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళపై ఫోక్సో కేసు నమోదు కావడం ఇదే ప్రథమం కావడంతో పలువురు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. కేసును చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులో తీసుకున్నందుకు నిఘ పోలీస్ బృందాలను ఏ.సి.పి రఘు, సీ.ఐ టి.శ్రీహరి అభినందించారు.

# వైభవంగా శ్రావణమాసం ముత్యాలమ్మ అమ్మవారి బోనాలు





**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం 48వ డివిజన్ గణేష్ నగర్ దానవాయిగూడెం పార్క్ ఏరియా లో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి ప్రాంతం లో శ్రావణమాసం రెండవ ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు . డప్పు వాయిద్యాలతో మేళ తాళాలతో , నృత్యాలతో ఊరేగింపుగా అమ్మవారికి బోనాలలో నైవేద్యం వండుకొని వచ్చి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు . సుమారుగా 200 మంది భక్తులు బోనాలతో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో గుర్రం పద్మ , పోతురాజు నాగమణి , వల్లపు వరలక్ష్మి , జావీద్ , రంగమ్మ , నాగమణి శివశక్తుల బృందంమరియు శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు



## జీళ్ళచెరువులో వైభవంగా బోనాల జాతర

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో వైభవంగా బోనాల జాతర వేడుక జరిగింది. శ్రావణమాసం రెండవ ఆదివారం ఊరంతా పండుగ చేశారు. మహిళలు బోనాలతో గ్రామంలో ర్యాలీగా ముత్యాలమ్మ గుడి వరకు వెళ్ళారు. డీజే, డప్పుల దరువుతో మహిళలు డ్యాన్స్ లతో సందడి చేశారు. చిన్నపిల్లలు సందడి చేశారు. యువకులు కేరింతలు చేస్తూ సందడి చేశారు. ముందుగా బోడ్రాయి వద్ద బోనాలు చెల్లించిన మహిళలు, ఆ తరువాత ముత్యాలమ్మకు బోనాలు చెల్లించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఏడాది ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ ఏడాది పంటలు మంచిగా పండాలని, పశు సంపద పెరగాలని కోరుకున్నారు.



# ఘనంగా స్నేహితుల దినోత్సవం

**నేలకొండపల్లి, ఆగస్టు 3 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం స్నేహితుల దినోత్సం ను ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి స్నేహితులు కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తా రమేష్, తెల్లాకుల ఆశోక్ తదితరులు పాల్గొన్నారు. స్నేహితులకు ఫ్రెండ్స్ ప్ బ్యాడ్జీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మరి కొంత మంది వాట్సాప్, ట్విట్టర్, ఫేస్బుక్ ద్వారా సందడి చేశారు. పలువురు అధికారులు స్నేహం గురించి సందేశాలు అందించారు. ఫెండ్స్ షిఫ్ బ్యాండ్స్ తో దుకాణాల వద్ద సందడిగా కనిపించాయి. పలు దేవాలయాలలో స్నేహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## క్యాన్సర్ బాధితురాలికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేత

**నేలకొండపల్లి, ఆగస్టు 3 మహా :** మండలంలోని బోదుల బండ గ్రామానికి చెందిన కుమారి గుర్రాల శ్రావణి (30) గత రెండేళ్లుగా క్యాన్సర్ వ్యాదితో బాధ పడుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రావణి తన ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకునే క్రమంలో హైద్రాబాద్ లోని ఒక ప్రముఖ ఆసుపత్రి నందు ఇప్పటికే లక్షల రూపాయలు వెచ్చించింది. బంధువుల వద్ద తెలిసిన పరిచయస్థుల వద్ద అప్పులు తెచ్చి ఇప్పటికే ఆర్థికంగా కుదేలయ్యారు. శ్రావణి తండ్రి చనిపోవటంతో తల్లి కూలీ పని చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్న దీన పరిస్థితి. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన యూనిటీ ఆఫ్ మాల జిల్లా ప్రధాన కార్యదర్శి అవుట మధు విశ్రాంత నీటి పారుదల శాఖ టెక్నికల్ ఆఫీసర్, యూనిటీ ఆఫ్ మాల స్టీరింగ్ కమిటీ సభ్యులు మేడికొండ శౌరికి వివరించారు. తక్షణమే స్పందించిన ఆయన శ్రావణి వైద్య ఖర్చుల నిమిత్తమై రూ 5 వేల రూపాయల నగదును ఆదివారం వారి యొక్క గృహం లో అందజేశారు. పట్టు దలతో క్యాన్సర్ రోగాన్ని జయించాలని మనో ధైర్యాన్ని కల్పించారు. భవిష్యత్తు లో మరింత ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి అవుట మధు, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు చిలబత్తిని కనకయ్య, తెలంగాణ ప్రశంసా పత్ర గ్రహీత తెలగమళ్ల గోవిందు, యూనిటీ ఆఫ్ మాల నేలకొండపల్లి మండల నాయకులు దార సందీప్ పాల్గొన్నారు.

## గ్రామ సౌభాగ్యం బిజెపితోనే సాధ్యం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 3( మహా):** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు పెనుబల్లి గ్రామపంచాయతీలో గ్రామాభివృద్ధి మరియు గ్రామ వికాసం బీజేపీతోనే సాధ్యం అనే కరపత్రాలతో గ్రామ సౌభాగ్యం బిజెపితోనే సాధ్యం అనే నినాదంతో తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల మోసాలను నెరవేర్చని హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ మొదటి రోజు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు . బిజెపి జిల్లా మరియు మండల అధ్యక్షుల నాయకత్వంలో మాజీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు బిజెపి సీనియర్ నాయకుడు యమునూరు శివకృష్ణ (జీవీకే శివ) బిజెపి నాయకులు కేసనపల్లి గోపాల్, డి వెంకటేశ్వర్లు,కే నాగేశ్వరరావు , డి కళ్యాణ్, కే శివ,ఏ దుర్గాప్రసాద్ మరియు చుంచుపల్లి మండలాల్లోని రుద్రంపూర్,, గౌతంపూర్,, నందు నియోజకవర్గ కన్వీనర్ నరేంద్రబాబు,, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొనగంటి రాజు, జనరల్ సెక్రటరీ రతన్ లాల్ పాసి, సీనియర్ నాయకులు బడే రమేష్, ఉపాధ్యక్షురాలు స్వప్న సీనియర్ నాయకులు కోళ్ల హరీష్, చొప్పరి క్రాంతి, సత్యనారాయణ, మహేష్, అనిల్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ సందర్భంగా చుంచుపల్లి మండల బిజెపి అధ్యక్షులు బలగం శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.



# నేటి ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 03 (మహా):** నేడు కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ ఆదేశించారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.




# మాజీ తాహాసిల్దార్‌కు ఘన సన్మానం

**చింతకాని, ఆగస్టు2(మహా:** మండలంలో తాహాసిల్దారిగా పనిచేసిన కూరపాటి అనంతరాజు షష్టిపూర్తి సందర్భంగా కూరపాటి అనంతరాజును మరియు వారి సతీమణిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సోయం రఘు ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్, సిపిఎంఎల్ నాయకులు కోలేటి నాగేశ్వరరావు ,సీనియర్ జర్నలిస్ట్ నన్నక అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ ఆత్మీయ సమ్మేళనం

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 03 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్టేడియం గ్రౌండ్ ఎదురుగా పి.ఆర్ ఫంక్షన్ హాల్లో 2001-2002 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా ఏర్పాట్ చేశారు ఇట్టి కార్యక్రమములో ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు ఒక్కొకరు ఒక్కొక్క హోదాలో పోలీస్,టీచర్,బ్యాంక్ మేనేజర్, డాక్టర్,సింగరేణి జీ.యం,ఫోటో గ్రాఫర్,రియల్ ఎస్టేట్,ప్రవేట్ జాబ్స్,ఆర్.టి.సి,రాజకీయాలలో,లిరిక్ రైటర్ గా ఎవరికి నచ్చిన వృత్తి లో అందరూ సెట్ అయ్యారు,అందరూ కూడా స్నేహితుల దినోత్సవం రోజు ఇరువై మూడు సంవత్సరాల తర్వాత అందరూ కలవడం వారి వారి జ్ఞాపకాలను పంచుకుని భావోద్వేగానికి గురి అయ్యారు సంతోషం వ్యక్తపరిచారు,స్నేహం అంటే కేవలం కలిసిన వెంటనే నా క్లాస్ మెంట్ అని మాత్రమే కాకుండా ఎవరూ కూడా కష్టాల్లో ఉంటే వారి కష్టాల్లో కూడా స్నేహితులు అందరూ కూడా చేదోడు వాతోడు గా ఉంటూ ముందుకు సాగుతున్నారు ఇట్టి స్నేహం చిరకాలం ఉండాలని,మి పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని బాగా చదివించి మంచి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా,అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉండే విధంగా చేయాలని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమములో బ్యాంక్ మేనేజర్ జగన్,టీచర్ కత్తుల సతీష్,డాక్టర్ సతీష్,టీమ్ లీడర్ గుంపుల శ్రీనివాస్, దేవేందర్, ఏలూరి రాజేష్ కుమార్,వాడపల్లి రమేష్ బాబు,సందీప్,జోగి వెంకటేశ్వర్లు,శంకర్,అన్వర్,హైమద్,ముత్యాల రమేష్,రాజేశ్వరరావు,సాగర్ బాబు,గారే శ్రీనివాస్,కృష్ణ,రఘు,చెవుల బాలకృష్ణ,స్వర్ణ లత,కవిత,మల్లీశ్వరి,బిపాషా, తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ గ్రామాలలోని పేదలకు కొమరారం

# నిత్యావసరాల పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 03 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శంభునిగూడెం, శెట్టిపల్లి గ్రామాలలోని 100 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను రాబిన్ హుడ్ అనే స్వచ్ఛంద సంస్థ సహాయంతో కొమరారం పోలీసులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాలను సందర్శించినప్పుడు కొంతమంది పేదవాళ్ళు కనీస కుటుంబ అవసరాలకు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారి వివరాలు సేకరించి స్వచ్ఛంద సంస్థల సహాయంతో బియ్యం, %శ్రీ%కందిపప్పు,గోధుమ పిండి వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆదివాసి ప్రజలు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరినారు. యువత గంజాయి,మద్యపానం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపినారు. కొంతమంది ప్రజలు వాహనాల డ్రైవింగ్ పై అవగాహన లేకుండా అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ మద్యం తాగి డ్రైవ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారు. కావున వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలిపినారు. ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గతంలో కూడా మెడికల్ క్యాంపులు,దోమతెరలు పంపిణీ,దుప్పట్లు,సోలార్ లైట్లు,నిత్యవసర సరుకులు,యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా శంభుని గూడెం,శెట్టిపల్లి గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు మరియు రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్, కొమరారం ఎస్సై నాగుల్ మీరా మరియు గుండాల ఎస్సై సైదా రవూఫ్,పోలీస్ సిబ్బంది మరియు రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన సండ్ర, తాత మధు



**తల్లాడ ,ఆగస్టు, 3 ,(మహా):** తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో ఇనుపనూరి నాగమణి ఇటీవల అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న అనంతరం ఆమె కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు జోనల్ ఛైర్మన్ కేతినేని చలపతి రావు, సహాయంతో సండ్ర వెంకటవీరయ్య ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ నిధికి అప్లయ్ చేసుకోగా,ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు, సిఫార్సు తో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను తల్లాడ మండల పార్టీ సమావేశంలో ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

# యువతి ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి

**కొత్తగూడెం, మహా:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం విషాద ఘటన చోటు చేసుకుంది. పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన తాటి సంధ్యారాణి (25) బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ రెండు రోజుల క్రితం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. చికిత్స పొందుతుండగానే ఆమె ఆరోగ్యం మరింతగా విషమించడంతో ప్రాణాలు కోల్పోయింది. ఈ విషయం గురించి డాక్టర్ సంఘమిత్ర తెలిపారు. కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.





# రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపీటీసీ పుల్లమ్మకు గాయాలు

**నేలకొండపల్లి, ఆగస్టు 3 మహా:** రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపీటీసీ, గ్రామ దీపిక కు గాయాలైయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన గ్రామదీపిక, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి స్కూటీ పై మండల సమాఖ్య లో పని మీద వెళ్తుండుగా...రోడ్డు పై గేదెలు అడొచ్చాయి. దీంతో బైక్ పై నుంచి పడటంతో గాయాలైయ్యాయి. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించారు. ఆమె ను స్థానిక మాజీ సర్పంచ్ లు పెంటమళ్ల పుల్లమ్మ, తురక పాపయ్య, మాజీ ఉప సర్పంచ్ వడ్డమూడి నర్సయ్య తదితరులు పరామర్శించారు. త్వరగా, కోలుకోవాలని ఆకాంక్షించారు.

FOLLOW: @ANNTELUGU
4-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పదవి ఉన్నాలేకున్నా.. ప్రజల్లోనే నేనుంటా

**తల్లాడ, ఆగస్ట్ , 03, (మహా):** సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్రా వెంకట వీరయ్య ఆదివారం అన్నారుగూడెం,బాలపేట, గోపాలపేట గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు . ఉదయం 10.00 గంటలకు. బాలపేట గ్రామంలో ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ పూర్ణ కంటి వెంకటేశ్వరరావు తండ్రి ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా అన్నారుగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర రోశయ్య ఇటీవల బైక్ ఆక్సిడెంట్ కారణంగా కాలు ఫ్యాచర్ తో గృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం ఆయనను సండ్ర పరామర్శించారు.అన్నారుగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ గుమ్మా నరేష్ వారి అన్న గుమ్మా కేశవరావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని సందర్శించి కీర్తిశేషులు కేశవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి,తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు.నున్నా కృష్ణయ్య సతీమణి ఇటీవల మరణించగా



ఆదివారం ఆయన కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. గోపాలపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ నున్నా జానకి రామయ్య కుటుంబాన్ని సందర్శించి. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బాలపేట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహరావు, నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు,పులి వెంకట నరసయ్య,దుగ్గినేని సత్యనారాయణ,మారెళ్ళ దేవేందర్,గోవిందు నరేష్, పులి నరసింహారావు,గోన వీరయ్య,షేక్ హుస్సేన్ బేగ్, గుమ్మా నరేష్,గోపిశెట్టి నాగేశ్వరరావు, శనక్కాయల నరసింహారావు,చిట్టెం వీరయ్య,కందుల నారాయణ,ప్రభాకర్, శ్రీను,షేక్ నాగు, నరసింహారావు, నాగేశ్వరరావు,తదితరులు ఉన్నారు.



# రైతు గోస పట్టదాయే - ప్రభుత్వానికి సిపిఎం ప్రశ్న

**మధిర రూరల్, మహా:** మధిర మండలం తొండలగోపారం గ్రామంలో కట్టలేరు ప్రాజెక్టులో ఏర్పాటుచేసిన లిఫ్ట్ మరమ్మతులు జరిపించి రైతులకు సాగునీరు అందించాలన్న సిపిఎం విజ్ఞప్తిపై ప్రభుత్వం స్పందించకపోవడం రైతులను నిరాశకు గురి చేస్తోంది. ఈ మేరకు సిపిఎం మధిర మండల కార్యదర్శి మందా సైదులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సుమారు 400 ఎకరాల భూమికి రెండు పంటల సాగు అవకాశమున్నా, అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల మౌనంతో రైతులు కష్టాల పాలవుతున్నారని మండిపడ్డారు. లిఫ్ట్ పునరుద్ధరణకు అధికార పార్టీ నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇక, తొర్లపాడు నుంచి కట్టలేరు వరకు రైతులు సాగు పనుల నిమిత్తం ఉపయోగించే రోడ్డు పూర్తిగా దెబ్బతినిందని పేర్కొన్నారు. ట్రాక్టర్లు, పశువులు వెళ్లేందుకు కూడా రోడ్డుపై గుంతల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే సిసి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. రొడ్డు సమస్యను సిపిఎం నేతలు?? పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకులు పాపినేని రామనరసయ్య, ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, గంగనబోయిన శివ, కాశిబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో ముగ్గురు రైతుల గల్లంతు

**చింతకాని, మహా:** లిఖమ్మం జిల్లా చింతకాని మండలంలో ఆదర్శ రైతు మృత్యువు, ఇద్దరు అన్నదమ్ముల గల్లంతు ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. చెరువులో పాడి గేదలను తీసుకొస్తుండగా జరిగిన ఈ హృదయ విదారక సంఘటన, పల్లె జీవన తీరులోని ప్రమాదాలపై మరోసారి దృష్టిని సారించింది. గ్రామీణ వ్యవసాయ కుటుంబాల్లో జంతుపాలనలో నిత్యం ఎదురయ్యే ప్రమాదాలను ప్రభుత్వ వ్యవస్థ ఎంతవరకు పట్టించుకుంటుందన్న ప్రశ్నను ఈ ఘటన మళ్ళీ ఎదురుదిద్దుతోంది. మృతుడిగా గుర్తించిన తోటకూర జగన్ ఆదర్శ రైతుగా ప్రశంసలు పొందిన వ్యక్తి కాగా, గల్లంతైన ఇద్దరు అన్నదమ్ముల అంశం గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఆదివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాజీ ఆదర్శ రైతు తోటకూర జగన్ (వయసు 39) చెరువులో గేదలను తొలకొనివచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు బుడుగులో కూరుకుపోయి మృతి చెందాడు. అతనితో పాటు అక్కడ ఉన్న మరో ఇద్దరు రైతులు %-% కంభం నాగేశ్వరరావు, కంభం సత్యం అన్నదమ్ములు కూడా గల్లంతయ్యారు. జగన్ ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానం కలిగిన గ్రామస్తులు, స్థానిక మత్స్యకారుడు దేశబోయిన కొండలు చెరువుకు చేరి వెతికాడు. జగన్‌కి సంబంధించిన జాడలు గుర్తించి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. తల్లిదండ్రులు, భార్య, బంధువులు వెంటనే అక్కడికి చేరుకొని ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జగన్‌కు భార్యతో పాటు ఏడేళ్ల కుమార్తె, ఐదేళ్ల కుమారుడు ఉన్నారు. ఒక్కసారిగా కుటుంబం మీద విషాదఛాయలు అలముకోవడం చూసి గ్రామస్థులు ముసలిపోతున్నారు. గ్రామంలో ఒకరిలోకొకరు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, నాగేశ్వరరావు, సత్యం అన్నదమ్ములు గల్లంతైన విషయం స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. చెరువులో నీటి ప్రవాహం పెరిగిన నేపథ్యంలో వారు ఎక్కడైనా చిక్కుకుపోయే అవకాశం ఉన్నందున అధికారులు పూర్తి జాగ్రత్తలతో గాలింపు కొనసాగిస్తున్నారు. చింతకాని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మూడు రైతు కుటుంబాల్లో విషాదం అలముకోవడంతో గ్రామ వాతావరణం తీవ్రంగా మారింది. గ్రామ ప్రజలు, బంధుమిత్రులు మృతుడి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సహాయాన్ని అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.